## నేడు వినుకొండలో సీఎం చంద్రబాబు పర్యటన

వినుకొండ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం వినుకొండ నియోకవర్గంలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు వినుకొండ పట్టణంలో సర్వం సిద్ధమైంది. నాల్గవసారి ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారి సీఎం చంద్రబాబు వినుకొండలో పర్యటించనుండటంతో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వ చీఫ్‌విప్,స్థానిక శాసన సభ్యులు జీ.వీ ఆంజనేయులు,జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా,జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఇతర అధికారులు సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. మధ్నాహం 12:40గంటలకు సీఎం చంద్రబాబు వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైనదానంలో హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డు మార్గంలో పట్టణంలోని ఎన్ఎస్‌పి మైదానంలో ఏర్పాటు




చేసిన ప్రజావేదికకు చేరుకుంటారు. ప్రజా వేదికలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించనున్నారు. స్వచ్ఛరత్నం స్టాల్స్‌ను సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3:05 గంటల నుండి 4:35 గంటల వరకు ప్రజావేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం పాల్గొంటారు. అనంతరం వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సీఎం చంద్రబాబు నాయుడు సందర్శించనున్నారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సమీక్షిస్తారు. అనంతరం తిరిగి జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. సాయంత్రం 5:45 గంటలకు సీఎం చంద్రబాబు వినుకొండ నుండి ఉండవల్లిలోని తన నివాసానికి బల్దేరి వెళతారు. సీఎం పర్యటనను దృష్టిలో ఉంచుకొని అధికార యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

## పూర్వ విద్యార్థుల సంకల్పం అభినందనీయం

### పాఠశాల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'

నరసరావుపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :: స్థానిక శ్రీరామకృష్ణ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను దాతల సహకారంతో సుమారు రు. 15 లక్షల వ్యయంతో అభివృద్ధి చేపట్టి సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దిన పూర్వ విద్యార్థులను ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అభినందించారు. శుక్రవారం పాఠశాల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభోత్సవం చేశారు. సందర్భంగా మాట్లాడుతూ వి టెక్ సిస్టమ్స్ (హైదరాబాద్) కంపెనీ వారు పూర్వ విద్యార్థి అర్వపల్లి మనోహర్ చొరవతో 10లక్షల నిధులు కేటాయించటం పట్ల హర్షం వ్యక్తం చేసారు. మనోహర్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ప్రహరీగోడ, చక్కని రంగులు, బొమ్మలు తో అందంగా రూపొందించి క్రీడా స్థలాన్ని



కూడా అభివృద్ధి చేయడంతో పాటు వేదిక నిర్మాణం కూడా చేపట్టి మెయిన్ గేట్ మాత్రమే గాకుండా మరో గేటు ఏర్పాటు చేసి పాఠశాల రూపురేఖలను మార్చేశారన్నారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు అందరికీ స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన మేరకు తన వంతు సహకారాన్ని పూర్తిగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సత్యనారాయణ సింగ్ అధ్యక్షత వహించిన . విశిష్ట అతిథి, పూర్వ విద్యార్థి కపల వాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధి కృషి చేస్తున్న పూర్వ విద్యార్థులను అభినందిస్తూ ఈ పాఠశాల అవసరాల కోసం అభివృద్ధి కోసం ఎంతో అండగా విద్యార్థులు ఉండటం గొప్ప విషయం అన్నారు. పూర్వ విద్యార్థి, ఏపీ ఆగమ పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ వేదాంతం సత్య శ్రీనివాస అయ్యంగార్ మాట్లాడుతూ పాఠశాలలో సంప్రదాయ విద్యతో పాటు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు కృషి చేయాలని సూచించారు. పాలకవర్గ మాజీ ఉపాధ్యక్షులు, పూర్వ విద్యార్థి డాక్టర్ రొంపిచర్ల అంజనేయులు, పూర్వ విద్యార్థులు వి వి అంజనీకుమార్, జూలకంటి సీతా రామాంజనేయులు గట్టా శ్రీనివాసరావు వీహెచ్ నారాయణస్వామి అయ్యంగార్, టి కోటేశ్వరరావు, పల్లబోతు సురేష్ తదితరులు పాఠశాల అభివృద్ధికి బారీగా విరాళాల కోసం కృషి చేసిన అర్వపల్లి మనోహర్, వారి తండ్రి ప్రసాదు బాబులను ఘనంగా సత్కరించారు. ఒక పూర్వ విద్యార్థిగా పాఠశాల అభివృద్ధికి తన వంతు చిన్న ప్రయత్నం చేశానని, ఇది బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. పూర్వ విద్యార్థులు కపలవాయి లక్ష్మీనారాయణ, అరవపల్లి ప్రసన్న, షేక్ సమీరా బి, జగన్మోహన్, ఎన్ అపర్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు నర్సిరెడ్డి,టీచర్ నాగేశ్వరరావు పలు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం చేయండి అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'

నరసరావుపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :: నరసరావుపేట నియోజకవర్గం లోని పేద వర్గాలకు న్యాయం చేయాలని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన పేదల ఇళ్ల స్థలాలకు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. ఎన్నో మార్లు తాను స్థానిక తాహ సిల్దార్,ఆర్డీవో, జిల్లా కలెక్టర్కు ఈ సమస్యను పరిష్కరించాలని కోరిన ఫలితం లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం ఏడాది క్రితం పేదల స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని అధికారులు కు ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. పల్నాడు జిల్లాకు ముఖద్వారంగా ఉన్న నరసరావుపేటలో 30, 40ఏళ్లుగా



వాళ్లు నివాసం ఉంటున్నారని తెలిపారు. అసెంబ్లీలో సైతం తాను రెండు సంవత్సరాలుగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నానని తెలిపారు. రెవిన్యూ శాఖ మంత్రి ఈ విషయంపై ఒక నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల పట్టాలు లేకపోవడంతో పేదలుగా ఉన్నవారు పిల్లల పెళ్లిళ్ల చేయలేకపోతున్నారని చదువులకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఇళ్ల పట్టాలతో ఆ కుటుంబాల భవిష్యత్తు ముడిపడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సందర్భాల్లో ఈ సమస్యను పరిష్కరించాలని తాను పోరాటం చేసిన ఉపయోగం ఉండటం లేదని, ప్రభుత్వమే పేద కుటుంబాలకు సంబంధించి పరిష్కారంగా ఓ దారి చూపించాలని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కోరారు.

## పుష్కర మహా కుంభాభిషేకంలో పాల్గొన్న నంబూరు శంకరరావు



అచ్చంపేట ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: అచ్చంపేట మండలంలోని చామర్తి గ్రామంలో వెలసియున్న శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో జరుగుతున్న పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవం వైభవంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన శ్రీమదభినవోద్దండ విద్యా శంకర భారతీ స్వామి వారిని కలిసి వారి ఆశీర్వాదాలు పొందారు. దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

క్రోసూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: మండలం హసనాబాద్ గ్రామ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ముస్తఫా కుమార్తె డా,, షేక్. షకీలా నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్ర ఫ్యామిలీ డెంటల్ క్లినిక్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ప్రజలకు మంచి చికిత్స అందించి ప్రజలందరి మన్ననలతో మరింత అభివృద్ధి చెందాలని కోరుతూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసారు.



## కుర్రా అప్పారావు ప్రమాణ స్వీకారానికి మండల తెదేపా నేతల పయనం



పెదకూరపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: గుంటూరు వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మ న్‌గ నియమితులైన కుర్రా అప్పారావు ప్రమాణ స్వీకారానికి పెదకూరపాడు మండల తెదేపా నుంచి శుక్రవారం బయలుదేరి వెళ్లారు. కూటమి ప్రభుత్వంలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి మంచి మంచి పదవులు లభించాయని మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. మాజీ పార్టీ అధ్యక్షులు ఆర్తి మల్ల రమేష్,డిసీ సంఘం చైర్మన్ వడ్లమూడి అప్పారావు, అంద్రా ప్రసాదు, మక్కెనసాగరు గోపాలరావు, సత్యం తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్‌లో ఆరోతరగతి ప్రవేశాలు



క్రోసూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: ఏపీ మోడల్ స్కూల్స్ 2026..27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. క్రోసూరు మోడల్ స్కూల్ నందు 6వ తరగతి ప్రవేశాలకు మార్చి 24 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపల్ మేరీ సుసాన్ తెలిపారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఆసక్తిగల విద్యార్థులు విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

# పల్నాడు జిల్లా వార్త



## నేడు సీఎం చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు “స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర“ కార్యక్రమంలో భాగంగా శనివారం వినుకొండకు విచ్చేయుచున్న సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ట్రైల్ రన్ నిర్వహించారు. ఎస్పీ కృష్ణారావు మరియు



పోలీసు అధికారులు హెలిపాడ్ గ్రౌండ్, మీటింగ్, పార్కింగ్ ప్రాంతాలలో ట్రైల్ రన్ నిర్వహించారు. బందోబస్తుకు సంబంధించి పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని పోలీసు అధికారులకు, సిబ్బందిని ఆదేశించారు. బందోబస్తు నిర్వహణ కోసం సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా డ్రోన్ లు మరియు కెమెరాలను ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ జెవి సంతోష్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ సత్తి రాజు, గురజాల డిఎస్పి జగదీష్, ఎస్బి సిఐ1 సురేష్ బాబు, ఇతర డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపికి కార్యకర్తలే బలం: ప్రతి నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత కమిటీలు: గౌతం రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి

నరసరావుపేట,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ::గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో వైసిపి బలోపేతానికి పని చేస్తుంది కార్యకర్తలేనని, కార్యకర్తలు వైసిపి విస్తరణకు అహర్నిశలు శ్రమిస్తున్న వారి కృషితో రానున్న ఎన్నికల్లో వారి కృషితోనే ఘన విజయం సాధిస్తామనివైసిపి నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకులు పూనూరి గౌతం రెడ్డి అన్నారు. శుక్రవారం నరసరావుపేట లోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌతం రెడ్డి మాట్లాడుతూ వైసిపి



బలోపేతానికి పల్నాడు జిల్లా సంస్థాగత కమిటీల నిర్మాణంపై దృష్టి సారించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో పార్టీ 29 అనుబంధ విభాగాల నుండి 7 నుండి నుండి 8 వేల మంది క్రియాశీల కమిటీల ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కమిటీలు జిల్లా కార్యాలయాల నుండి కార్యకలాపాలు నిర్వహిస్తారని అన్నారు. బాల్చి సంరక్షణ పథకం 2005 ద్వారా ఇవ్వాల్సిన 20 ఏళ్లు నిండిన 439943 మంది బాలికలకు ఒక్కో ఇవ్వాల్సిన రూ 1 లక్ష చొప్పున 439943 మంది బాలికలకు రూ 4400 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఎ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో 29 అనుబంధ విభాగాలు, మండల, పట్టణ కమిటీల నిర్మాణం చేయడం జరుగుతుందని సంస్థాగత కమిటీ ఏర్పాటు మొదటి విడతలో ఒక్కొక్క నియోజకవర్గం నుండి 7 నుండి 8 వేల మందితో 175 నియోజకవర్గాలలో 18 లక్షల మందితో క్రియాశీలక సైన్యం ఏర్పాటు కాబోతుందని ఇప్పటికే పల్నాడు జిల్లాలో 70 శాతం కమిటీల ఏర్పాటు పూర్తయిందన్నారు. కమిటీ సభ్యులకు ఏప్రిల్ నెలలో గుర్తింపు కార్డుల జారీ చేసి బీమా సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. కూటమి తప్పులకు హెరిటేజ్ఇందాపూర్ డైరీ లింకుల విషయంలో సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసినా తీరు మార్చుకోవడం లేదన్నారు. తిరుమలకు 900 కిలోమీటర్ల లోపు ఉన్న సంస్థల నుండి నెయ్యి కొనుగోలు చేయాల్సి ఉండగా 1500 కిలోమీటర్ల దూరం ఉన్న ఇందాపూర్ నుండి నిబంధనలకు వ్యతిరేకంగా గతంలో రూ 320/ లకు కొనుగోలు చేస్తున్న నెయ్యి ప్రస్తుతం ఇందాపూర్ డైరీ నుంచి రూ 650/ రూపాయలకు ఎందుకు కొనుగోలు చేస్తున్నారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెబుతున్న అబద్ధాలను ఖండిస్తూ సాక్షాలతో సహా వీడియోలు పెడుతున్న వైసిపి సోషల్ మీడియా పని తీరు ప్రశంశించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శిలు యనమల మురళీధర్ రెడ్డి, హనుమయ్య, అంజి రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం సాధించే వరకు పోరాడుదాం: సిపిఐ

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : సంపద పంపిణీలో సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని సాధిద్దామని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్. హుస్సేన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ బూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సామాజిక న్యాయసదస్సులో ముఖ్యఅతిథిగా హుస్సేన్ పాల్గొని మాట్లాడారు. నేటి పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన



సాంఘిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం ప్రమాదంలో పడ్డాయని అన్నారు. పార్లమెంటులో 407 మందితో మోడీ అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగ వ్యవస్థలను, సంస్థలను పాలకులు చేతిలోకి తీసుకొని నియంతృత్వ పోకడలతో గుత్తాధిపత్యం చెలా యిస్తున్నారన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, వైయఫ్ జిల్లా అధ్యక్షులు యం. సుబ్బారావుల సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహంకాళి సుబ్బారావు, షేక్ సుభాని, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు చెరుకుపల్లి నిర్మల, నరసరావుపేట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ రాజు, పట్టణ కార్యదర్శి షేక్ సైదా, సిపిఐ నాయకులు వందనం, మల్లికార్జున, మరియు బాబు, మస్తాన్, చౌటిపల్లి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లి కళాశాలలో క్యాంపస్ ఎంపికలు

యడ్లపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ మరియు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం సంయుక్త అధ్వర్యంలో బిటెక్ 4వ సంవత్సరం చదువుతున్న సిఎస్ఇ, ఎఐ, డిఎస్, ఐటి అండ్ ఇసిఇ విద్యార్థులకు ఫైటచ్ సాఫ్టవేర్ మరియు



ఎఫ్ఎస్ఎమ్‌వి టచ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ ఇంటర్వ్యూలలో కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థిని, విద్యార్థులు ఎంపికైనారు. వీరికి వార్షికవేతనం సుమారు 4 లక్షల వరకు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ఎంబివి సత్యనారాయణ మరియు వైస్ ప్రెసెంట్ ఎం కిశోర్ కుమార్ ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను అభినందించి ఈ పోటీ ప్రపంచం లో రాణించాలంటే ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్యార్హత కోసం దరఖాస్తుల స్వీకరణ

యడ్లపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : మండలంలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతి ఉచిత విద్య అర్హత పొందేందుకు పేద విద్యార్థులు ఈనెల20 నుండి మార్చి10వ తేదీ వరకు విద్యార్థుల నమోదు ప్రక్రియను చేపడతారని మండల విద్యాధికారి ఎంవి నాగరత్నం బుధవారం తెలియజేశారు. ఒకటవ తరగతిలో ఉచిత విద్య కొరకు ప్రవేశ పరీక్షలకు తమ పిల్లల పుట్టిన తేదీ సర్టిఫికెట్లు సమర్పించవలసి ఉంటుందని అన్నారు. ఈపరీక్షలకు హాజరు పరిచే చిన్నపిల్లల వయసు 2020 జూన్2 నుండి 2021 మార్చి31వ తేదీలోపు జన్మించినవారు అర్హులని తెలిపారు. విద్యా హక్కు చట్టం 2009ని అనుసరించి ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 సీట్లను



పేద విద్యార్థులకు కేటాయించవలసి ఉన్నందున 2026,2027 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల అయిందని లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని అనాధలు,హెచ్ఐవి బాధిత చిన్నారులకు, ఎన్టిఎస్‌సిబిసి, మైనార్టీలకు, సీట్లు కేటాయిస్తారని తెలిపారు. చిరునామా ధ్రువీకరణ కొరకు ఆధార్ కార్డు,తల్లిదండ్రుల ఓటర్ ఐడి, రేషన్ కార్డు,ఉపాధి హామీ జాబ్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్ లో ఏదో ఒకటి సమర్పించవచ్చని తెలిపారు. తమ పిల్లల జనన ధ్రువీకరణ పత్రాలతో గ్రామ వార్డు సచివాలయాలు విద్యా కేంద్రాలలో పాఠశాలల్లో నుండి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఆన్లైన్ హోటల్లో ప్రైవేట్ పాఠశాలల నమోదు ప్రక్రియను మార్చి 10వ తేదీలోపు పూర్తి చేయనున్నారని మార్చి 17వ తేదీన విద్యార్థుల అర్హత నిర్ధారణ జరుగుతుందని మొదటి విడత లాటరీ మార్చ్ 25న జరుగుతున్నది రెండో విడత లాటరీ ఏప్రిల్ 12వ తేదీన జరుగుతుందని తెలిపారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

యడ్లపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశము 21వ తేది శనివారం ఉదయము 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్ యడ్లపాడు వారి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరము నందు జరుగును. ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులందరూ హాజరు కావలసినదిగా ఎంపీడివో వి హేమలతాదేవి తెలిపారు.

## రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యం: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు వినుకొండకు రానున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వినుకొండ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను జీ.వీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పట్టణంలోని ఎన్ఎస్పీ కాలనీలోని ప్రజావేదిక సభా ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ కృతికాశుక్ల,ఎస్పీ బి.కృష్ణారావులతో కలిసి సందర్శించారు. సభా నిర్వహణ,సీఎం రాకకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజల మేలు కోరేది కూటమి ప్రభుత్వమే అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నదే





రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని,ఆరోగ్య ఆంధ్ర సాధించాలంటే స్వచ్ఛాంధ్ర సాధించాలన్నారు. స్వచ్ఛాంధ్ర సాధించి,స్వర్ణాంధ్రగా రాష్ట్రం అడుగులు వేయాలన్నదే చంద్రబాబునాయుడు తపనన్నారు. జగన్ అధికారం నుండి దిగిపోతూ చెత్తమీద పన్ను వేయటమేకాక,85 లక్షల టన్నులు చెత్త వదలి వెళితే రాష్ట్రాన్ని చక్కబెట్టే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని అన్నారు. సీఎం,డిప్యూటీ సీఎం,మంత్రి లోకేష్ కృషి వల్ల నేడు రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం పరుగులు తీస్తోందని సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. **సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన సాగేదిలా.....** మధ్నాహం 12:40 గంలకు సీఎం చంద్రబాబు వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలక్రీడామైనదానంలో హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డు మార్గంలో పట్టణంలోని ఎన్ఎస్పీ మైదానంలో ఏర్పాటు చేసి నప్రజావేదికకు చేరుకుంటారు. ప్రజావేదికలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తారు.అనంతరం స్వచ్ఛరత్నం స్టాల్స్‌ను సీఎం పరిశీలించనున్నారు. మధ్యాహ్నం 3:05 గంటల నుండి 4:35 గంటల వరకు ప్రజావేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం పాల్గొంటారు. అనంతరం వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సీఎం చంద్రబాబు నాయుడు సందర్శిస్తారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సమీక్షిస్తారు. అనంతరం తిరిగి జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలోని హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. సాయంత్రం 5:45 గంటలకు సీఎం చంద్రబాబు వినుకొండ నుండి ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళతారు.

## 'ఏఎంఆర్ హ్యాక్ థాన్ ది హీలింగ్ కోడ్ 2026' ప్రారంభం

నరసరావుపేట,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :: ఏం రెడ్డి విద్యాసంస్థలలో శుక్రవారం ఏఎం రెడ్డి ఇన్నోవేషన్ ఫౌండేషన్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో రెండు రోజుల ఏఎమ్ ఆర్ హ్యాక్తాన్ ది హీలింగ్ కోడ్ 2026 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా జి కృష్ణన్ హాజరయ్యారు. ఉమా నటరాజ్ కుమార్, ఎల్ మోనిక, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పి భార్గవ్ భూషణరావు, సిహెచ్ మల్లికార్జున,కే కృష్ణారెడ్డి,ఏ పావని కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు తమ సందేశాలు అందించారు. హీలింగ్ కోడ్ అనే థీమ్ మన దృష్టిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత,కోడింగ్ నైపుణ్యాలు, జట్టు సహకారం, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని తెలిపారు. వివిధ కళాశాల నుండి 199 మంది జట్లు పాల్గొన్నారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఆసక్తిని కలిగించింది. కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు,కోఆర్డినేటర్లు సిబ్బంది పాల్గొన్నారు..



## 'భావన' విద్యార్థికి జాతీయస్థాయి ర్యాంకు



రొంపిచర్ల,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :: నరసరావుపేట భావన ఐఐటి నీట్ అకాడమీ విద్యాసంస్థకు చెందిన విద్యార్థికి జాతీయ స్థాయి ర్యాంకు లభించింది. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ జి.రామచంద్రారెడ్డి శుక్రవారం కళాశాలలో తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫేజ్ 1లో తమ కళాశాల నుండి 50 మందికి పైగా విద్యార్థులు పరీక్షకు హాజరు కావడం జరిగింది అన్నారు. తమ విద్యార్థి ఆర్. మధు పరీక్షకు హాజరై 97.22 మార్కులు గరిష్టంగా సాధించారన్నారు. ఎన్.ఐ.టి వరంగల్ తో పాటు ఐ.ఐ.టీ లోను మధుకు అవకాశం ఉంటుందనే భావిస్తున్నట్లు తెలిపారు. నరసరావుపేట పట్టణంలో ప్రథమ స్థానంలో తమ విద్యార్థి ఉండటం కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. పదవ తరగతిలో 490 మార్కులు మాత్రమే సాధించిన మధు భావన కళాశాలలో ఇచ్చిన శిక్షణతో జే.ఈ.ఈ మెయిన్స్ లో అద్భుతంగా రాణించటం జరిగిందన్నారు. ఇంటర్ పరీక్షలతో పాటు పోటీ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ అందించే అధ్యాపక బృందం తమ కళాశాలకు మాత్రమే ప్రత్యేక మన్నారు.జాతీయస్థాయిలో నిర్వహించే పరీక్షలలో తమ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ చూపుతున్నారని ప్రిన్సిపాల్ జి రామచంద్రారెడ్డి వివరించారు. జాతీయస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన మధును కళాశాలలో డైరెక్టర్లు మైనేడి శ్రీనివాసరావు, చేకూరి కోటేశ్వరరావు, అధ్యాపకులు అభినందించారు.

## పిఎన్.సి అండ్ కే.ఆర్ కళాశాలలో ఫిజియోథెరపీపై సెమినార్

రొంపిచర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :: పట్టణంలోని పి.ఎన్.సి అండ్ కె.ఆర్ కళాశాలలో శుక్రవారం ఫిజియోథెరపీ పై సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డి. గోపీనాథ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.వి రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల జాయింట్ సెక్రెటరీ పాలడుగు శ్రీనివాస్ ప్రసాద్ హాజర య్యారు. సెమినార్ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం గోపాలకృష్ణ పర్యవేక్షించారు.



కార్యక్రమంలో పాల్గొన్న నెదర్లాండ్స్ దేశానికి చెందిన అన్ని మారిన్ మాట్లాడారు. తీవ్ర మానసిక ఒత్తిడి కలిగిన జీవనంలో ఫిజియోథెరపీ పాత్ర చాలా ముఖ్యమైనది అన్నారు. ఫిజియోథెరపీలో కొత్తగా వచ్చిన టెక్నిక్స్ ను వివరించారు. పక్షవాతం, రోడ్డు ప్రమాదాలు,కండరాల క్షీణత, మానసిక అవ లక్షణాలు, హృదయ సంబంధ వ్యాధులు,సయాటికా వంటి ఆరోగ్య సమస్యలకు ఫిజియోథెరపీ మంచి పరిష్కారమని తెలియజేశారు. ఫిజియోథెరపీ విద్యార్థులకు ఎంతో భవిష్యత్తు ఉంటుందని వివరించారు.

## వన్ స్టాప్ సెంటర్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

రొంపిచర్ల,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:: పల్నాడు జిల్లాలో వన్ స్టాప్ సెంటర్ నూతనంగా మంజూర అయిందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జి ఉమామహేశ్వరి శుక్రవారం తెలిపారు. వన్ స్టాప్ సెంటర్ కు సంబంధించి కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహించేందుకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈనెల 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అర్హత ఉన్నవారు తమ సర్టిఫికెట్లతో పోస్టులకు దరఖాస్తులు పంపాలన్నారు. ఆధార్ కార్డు తో పాటు, విద్యా అర్హత సర్టిఫికెట్లను తీసుకొని నరసరావుపేట పట్టణంలోని చాకిరాల మిట్ట, ఐసిడిఎస్ కార్యాలయంలో అభ్యర్థులు వాటిని అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమామహేశ్వరి సూచించారు.

## మాచర్ల కార్డ్స్ సంస్థ సేవలు ఎనలేనివి: ఎంఈఓలు

మాచర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మాచర్ల కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు ఎనలేనివని ఎంఈఓలు కె.కోటేశ్వరరావు, అల్లి సురేష్ పేర్కొన్నారు. పట్టణంలోని విద్యాశాఖ కార్యాలయంలో కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్‌నాథ్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల ప్రజా జవాబు పత్రాన్ని ఎంఈఓల చేతుల మీదుగా ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాళ్లూరి అమర్‌నాథ్ సంస్థ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు కమిటీ సభ్యులు కుక్కమూడి ప్రసాద్, బాలబాట ఎస్‌సీఓ కుక్కమూడి యాకోబు, వీరబ్రహ్మేంద్ర జాతీయ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 25న మాచర్లలో మెగా జాబ్‌మేళా

మాచర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సారథ్యంల స్థానిక ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం ఈ నెల 25న మెగాజాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యావృద్ధి అధికారి తమ్మాజీరావు, కళాశాల ప్రిన్సిపల్ డా॥ శ్రీనివాసరావు తెలిపారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 78427 47682, 9492158153 నంబర్లలో సంప్రదించాలన్నారు.

# లోపాలను గుర్తిస్తే ట్రస్టు దృష్టికి తీసుకొని రావాలి

**ఏపీ అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ వంశీధర్ పోతుల**

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త) :** అన్నా క్యాంటీన్ల ద్వారా జరుగుతున్న ఆహార సరఫరా పై కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేపట్టాలని, ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే ట్రస్ట్ దృష్టికి తీసుకొని రావాలని ఏపీ అన్న క్యాంటీన్ల చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ వంశీధర్ పోతుల సూచించారు. గుంటూరు నగర కమిషనర్ కె మయూర్ అశోక్ ఆదేశాల మేరకు గుంటూరు నగరంలో ఉన్న అన్న క్యాంటీన్ల నిర్వహణపై శుక్రవారం కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కమిటీల సభ్యుల సమావేశంలో ట్రస్ట్ సీఈవో పోతుల పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సీఈవో వంశీధర్ పోతుల మాట్లాడుతూ రాష్ట్రంలో కేవలం ఐదు రూపాయలకు మాత్రమే నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం పేదలకు అందించాలని బృహత్కర లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. క్యాంటీన్ల కోసం ప్రత్యేకంగా నియమించిన కమిటీ సభ్యులు ఆహార సరఫరా సమయంలో పర్యవేక్షణ నిర్వహించాలని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎటువంటి లోపాలు గుర్తించిన వెంటనే ట్రస్ట్ సభ్యులకు తెలియజేయాలని, మౌలిక వసతుల కల్పన అవసరమైతే సంబంధిత స్థానిక అధికారుల దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. అదే విధంగా అన్న క్యాంటీన్లను ప్రభుత్వం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నందున నగరంలో ఎవరైనా వారి పిల్లల పుట్టినరోజులు, లేదంటే ప్రత్యేక రోజుల్లో క్యాంటీన్ల ద్వారా ఆహారానికి సరఫర అయ్యే ఖర్చులు ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని కోరారు. క్యాంటీన్లకు సహాయ సహకారాలు అందించే వారి పేర్లను డిస్ప్లే



బోర్డులుగా ఏర్పాటు చేసి పెట్టడం వల్ల మరింతమంది సహాయం అందించేందుకు ముందుకు వస్తారని సూచించారు. సమావేశంలో జీఎంసి అన్న క్యాంటీన్ల నోడల్ అధికారి, ఉపాసెల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సింహాచలం, క్యాంటీన్లో పర్యవేక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామికు బ్రహ్మోత్సవాల సందర్భంగా విశేషపూజలు

**తెనాలి మున్సిపాలిటీ,ఫిబ్రవరి 20,(ప్రభాతవార్త):** బాలాజీ రావుపేటప్రధాన అయ్యప్ప స్వామి దేవాలయంలో రెండవరోజు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఈరోజు ఉదయం స్వామివారికి విశేష అర్చనలు సామూహిక కుంకుమ పూజలు జరిగాయని ఆలయ నిర్వహకులు దుర్భా హరిబాబు తెలియజేశారు. స్వామివారికి అమ్మవార్లకు. మరియు



మూలవిరాట్టు లకు అభిషేకాలు నిర్వహించి తదుపరి స్వామివారిని అమ్మవాలను పెండ్లి కుమారులుగా అలంకరణ చేశారు తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నప్రసాద్ వితరణ గావించారు ఈరోజు సాయంత్రం చిన్న శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి పురవీధులలో ఊరే గారు. ఈ కార్యక్రమంలో దుర్భ నరసింహ, కట్టు శ్రీనివాసరావు, నాగలక్ష్మి ,వంశీ, డాక్టర్ శ్రీను, మొగసాటి సీతారామరాజు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ప్రతిరోజు రోజుకొక వాహనంపై స్వామివారులు పురవీధులలో భక్తులకు దర్శనం ఇస్తారని దుర్భ హరి బాబు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-రానున్న తరానికి కాలుష్య రహిత జీవనాన్ని అందించాలి -ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ డాక్టర్ కృష్ణయ్య**

**మంగళగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్





పి కృష్ణయ్య పేర్కొన్నారు. రానున్న తరానికి కాలుష్య రహిత జీవనాన్ని అందించేందుకు యువత ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వర్సిటీ ఆడిటోరియంలో ఖిపర్యావరణ కాలుష్యం పరి రక్షణ అంశంపై సెమినార్ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కృష్ణయ్య వర్సిటీలోని పర్యావరణ విభాగం పీ హెచ్ డీ విద్యార్థులు, అధ్యాపకులు, వర్సిటీ ఇంజనీ రింగ్ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్విరాన్ మెంటల్ సైన్స్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ షాజి అధ్యక్షతన జరిగిన సెమినార్లో డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూప్లాస్టిక్‌ను బ్యాన్ చేయడంతోనే సమస్య తీరిపోదని, మనిషి జీవన విధానం, అలవాట్లలో మార్పులు రావాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా విడనాడి పర్యావరణ హిత వస్తువులను వాడాలన్నారు. గాలి, నీరు కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలన్నారు. టెక్నాలజీ పెరగడం వల్ల మాత్రమే అభివృద్ధి సాధ్యం కాదనీ, ప్రకృతిని పరిరక్షించడం వల్లనే మానవ జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. ప్రభుత్వం రీసైక్లింగ్ పాలసీని ప్రవేశ పెట్టి రాయితీలు ప్రకటిస్తుందనీ, స్వచ్ఛరథం పేరిట వంద మండలాల్లో ఉన్న గ్రామాలకు ప్రత్యేక చెత్త సేకరణ వాహనాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అమరావతి పరిధిలో రోడ్ల పనుల వల్ల భారీ వృక్షాల సంఖ్య తగ్గి పక్షుల జీవనానికి ఆటంకం ఏర్పడిందని, ఈ విషయాన్ని స్టేట్ బయోడై వర్సిటీ దృష్టికి తీసుకెళ తామని చైర్మన్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్విరాన్ మెంటల్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలుఇచ్చారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం కంకణం కట్టుకోవాలని కోరారు. పచ్చదనం, పరిశుభ్రత విషయంలో ఎస్ఆర్ఎం వర్సిటీ తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధను చైర్మన్ ప్రశంసించారు. యూనివర్సిటీ ఎన్విరాన్ మెంటల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పర్యావరణ హిత పరిశోధనల గురించి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్ వివరించారు. విజయవాడ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఎం. రాజశేఖర్ ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న జాగ్రత్తలు, కాలుష్య నివారణ చర్యలను వివరించారు. నంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, డీన్ డాక్టర్ సీవీ టామి, విభాగాధిపతి డాక్టర్ షాజిలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ డాక్టర్ కృష్ణయ్య, సీఈఈ రాజశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ నజీమా బేగం లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను ప్రదానం చేశారు. అనంతరం చైర్మన్ కృష్ణయ్య వర్సిటీ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగభాష్యం సిల్వసెంజియన్, జనరల్ మేనేజర్ పూళ్ల రమేష్, ఏజీఎం రాము తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలి

**-ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు**

**గుంటూరు విద్య ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మున్సిపల్ పాఠశాలలలో పనిచేయు చున్న ఉపాధ్యాయులకు గత కొన్ని సంవత్సరాలుగా జీతాల నుండి పిఎఫ్ తగ్గింపు



జరగడంలేదని, వీరి డిఎ బకాయి చెల్లింపులు సిపిఎస్ లో చేరి కొండలా పేరుకుపోతు న్నాయని, మున్సిపల్ ఉపాధ్యాయులకి పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కోన శశిధర్ కి సచివాలయంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ..నోబుల్ టీచర్స్ అసోసియేషన్.. రాష్ట్ర నాయకత్వంతో కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వ ఉద్యోగి కి అయినా పి ఎఫ్ లేదా సిపిఎస్ క్రింద జీతాల నుండి తగ్గింపు చేయాలని కాని మున్సిపల్ ఉపాధ్యాయులకు కొన్ని సంవత్సరాలుగా అలా జరగడం లేదని, కానీ కొంతమంది ఉపాధ్యాయులకు జిపిఎఫ్ ఉందని ఈ విషయాన్ని ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్లగా వారి సూచనలతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని కలవగా ఈ ఉపాధ్యాయులు విద్యా శాఖ పరిధిలోకి వెళ్ళడం జరిగిందని చెప్పడం జరిగింది. ఇదే విషయము విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది. గత కొన్ని రోజులుగా ఈ సమస్య పరిష్కారం కొరకు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు నిరంతరం అన్ని శాఖలతో సంప్రదించడం జరిగింది. ఈ సమస్యతో పాటు రాష్ట్రంలో ఉన్నత పాఠశాలలో ఖాళీలుగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ,హిందీ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులను అర్హత గల సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులతో పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, భవిత సెంటర్లో పనిచేసిన స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేస్తూ వేతన స్కేళ్లు మంజూరు చేయాలని, 400 మంది పి.ఈ.టి ఉపాధ్యాయులకు బీ.పీ.ఈడి. కోర్సు చేయడానికివేసవి సెలవుల్లో బ్రిడ్జ్ కోర్సు లేదా క్రాష్ కోర్స్ చేయుటకు అనుమతి ఇవ్వాలని, మోడల్ స్కూల్స్, ఎంటిఎస్ , వివిధ సొసైటీలో గురుకుల పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు పదవి విరమణ వయసు 60 నుండి 62 సంవత్సరాలు పెంచాలని, యోధ సొసైటీలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని, పి ఈ టి పోస్టులను పి.డి పోస్టులుగా అప్గ్రేడేషన్ చేయాలని, ఎయిడెడ్ పాఠశాలలో ఉన్న లాంగ్వేజ్ పండిట్లు మరియు పి.ఈ.టి. పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని పలు సమస్యల పరిష్కారం కొరకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ మాట్లాడుతూ ఆర్థిక శాఖ అధికారులతో సంప్రదించి తప్పకుండా మున్సిపల్ ఉపాధ్యాయుల కు పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని , ప్రాతినిధ్యం చేసిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. కోన శశిధర్‌కి వినతి పత్రం సమర్పించిన వారిలో వేపాడ చిరంజీవిరావు తో పాటు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు ,రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జె. శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు దూరవిద్యలో 5 డిప్లమో కోర్సులు

**- ఉపాధి కోర్సులను ప్రారంభించిన సిడిఇ**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** ఏఎన్‌యు దూరవిద్యా విభాగంలో ఈ ఏడాది నుంచి కొత్తగా 5 పీజీ డిప్లమో కోర్సులను ప్రారంభిస్తున్నట్లు సిడిఇ డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు తెలిపారు. పీజీ డిప్లమో ఇన్ అడ్వాన్స్డ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ డేటా ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ ఏఐ ఇంజనీరింగ్. డిప్లమో ఇన్ మెషీన్ లెర్నింగ్ అండ్ ఆర్టిఫీషియల్ ఇంటిలెజెన్స్, డిప్లమో ఇన్ క్లౌడ్ అండ్ డెవలప్‌మెంట్ ఆపరేషన్ ఇంజనీరింగ్ అనే కోర్సులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అమెరికా కేంద్రంగా ఉన్న



కనెక్ట్‌కె కన్సల్ట్ ఐటి ప్రవేట్ లిమిటెడ్‌తో ఏఎన్‌యు సిడిఇ మధ్య ఎంఓయు కుదిరిందన్నారు. ఈ సందర్భంలో వీసి ఆచార్య కె.గంగాధరరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, కనెక్ట్‌కె సిఇఓ ఎం.సుకుమార్, సిడిఇ ఐసిటి సర్వీసెస్ డైరెక్టర్ ఈ.ప్రభాకర్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ డివిఎస్.కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర

**మంగళగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మంగళగిరిలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను భాజపా జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గౌతమ బుద్ధ రోడ్ కాళీమాత దేవాలయం వద్ద నుండి చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర ట్రంకు రోడ్డు మీదగా గాలిగోపురం మీదుగా మెయిన్ బజార్లో నుంచి మిద్దె సెంటరు, కుప్పరావు కాలనీ, హుస్సేన్ కట్ట సెంటర్, సీతారామ కోవెల వరకు ఈ శోభయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా భాజపా జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్ మాట్లాడుతూ 396వ చత్రపతి శివాజీ మహా జయంతిని మంగళగిరిలో అత్యంత వేడుకగా



నిర్వహించామన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతరావు మాట్లాడుతూ మంగళగిరి నగరంలో హిందువులు అత్యధికంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోబయాత్రలో పాల్గొన్నారని అందుకు కృషి చేసిన పంచుమర్తి ప్రసాద్ కు అభినందనలు తెలిపారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్రా శివన్నారాయణ మాట్లాడుతూ భారతదేశం మొత్తం ఏక చక్రాధిపత్యంగా ఉండాలని, ముక్కలు చెక్కలు కాకూడదని పోరాడిన మొట్టమొదటి వ్యక్తి చత్రపతి శివాజీ అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, వీవర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ జగ్గారపు శ్రీనివాసరావు, బిజెపి నాయకులు కాండ్రు భాను కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# నిందుతుని అరెస్టు

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** జీడిసిసి బ్యాంకు, నల్లపాడు బ్రాంచ్ నందు నిధులు దుర్వినియోగం కేసులో మరో నిందుతుడుని సీసీఎస్ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పోలీసులు కథనం ప్రకారం నల్లపాడు పోలీస్ స్టేషన్లో గత ఏడాది నవంబర్28 వ తేదీన జీడిసిసి లో అవకతవకలు జరిగిన విషయం లో కొందరుని అరెస్టు చేశారు. అందులో ఏ10గా ఉన్న వెలిసెల ఏడుకొండలను జీటీ రోడ్డు లోని ఐటీసీ బస్టాప్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సీసీఎస్ డీఎస్పీ బి.వి మధుసూదన్ రావు కు అప్పగించగా ఆయన అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి ఏడుకొండల పాత్ర ఉన్నట్లు నిర్ధారించారు. పల్నాడు జిల్లా మాచవరం గ్రామానికి



చెందిన ఏడుకొండలు నల్లపాడు జీడిసిసి బ్యాంకు పాలక వర్గంలోని ఏడుగురు సభ్యుల కమిటీలో ఎస్సీ కోట క్రింద నియమించబడినవాడు. నిందుతుడు ని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి నిందుతుడుని 14 రోజులు న్యాయస్థాన కష్టడికి ఆదేశించినట్లు తెలిపారు. ఈ కేసులో ఇంకా కొంతమంది నిందుతులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని సీసీఎస్ డీఎస్పీ మధుసూదన్ రావు పేర్కొన్నారు.

# నిర్మల ఫార్మసీలో అంతర్జాతీయ సదస్సు తొలి రోజు విజయవంతం

**మంగళగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మంగళగిరిలోని నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో సిఎస్ఐఆర్ సహకారంతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు తొలి రోజు కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రదర్శించి శాస్త్రీయ చర్చలు నిర్వహించారు. ప్రత్యక్షంగా డా.ఎం. విద్యావతి (తిరుపతి), డా. చంద్రయ్య గోడుగు (హైదరాబాద్) తమ ఉపన్యాసాల ద్వారా నానో టెక్నాలజీ, ప్రోటీన్ డోసేజ్ అభివృద్ధి, సుస్థిర ఔషధ రూపకల్పన ఏఐ ఆధారిత ఆధునిక పరిణామాలపై





ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ డా. కె. గంగాధరరావు ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. రెవరెండ్ సిస్టర్ అగథ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, ఫార్మా పరిశ్రమల శాస్త్రవేత్తలు సమర్పించిన తాజా సాంకేతికతలు, ఆవిష్కరణలు, పరిశోధనలతో కూడిన రిసెర్చ్ ఆర్టికల్స్ సావనీర్‌ను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. సదస్సులో దేశ విదేశాల నుండి ప్రముఖ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. వర్చువల్ వేదికగా డా. నెబోయ్షా పావ్లోవిచ్ (సెర్బియా) తమ పరిశోధన అంశాలను వివరించారు విద్యార్థులు స్పీకర్లతో నేరుగా మాట్లాడి, ఫార్మా రంగంలో తాజా సాంకేతికతలు, ఆవిష్కరణలు ఏఐ ఆధారిత అభివృద్ధులపై విలువైన జ్ఞానం పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి నిర్మల జ్యోతి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి పాముల రెడ్డి, ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ హరేకృష్ణరాయ్.. మరియు కళాశాల విభాగాధి పతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. రెండవ రోజు సదస్సుకు వాలెడిక్టరీ కార్యక్రమానికి ప్రొఫెసర్ కె. తేజోమూర్తి, అరూప్ కుమార్ మిశ్రా ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు.

# సక్రమంగా ఎంఆర్‌టి మందులు వాడితే పూర్తి ఆరోగ్యంతో జీవించవచ్చు

**-రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ నీలకంఠారెడ్డి ఐఏఎస్**

**గుంటూరు విద్య ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** సక్రమంగా ఎంఆర్ టి(తిలిగి) మందులు వాడితే పూర్తి ఆరోగ్యంతో జీవించవచ్చు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కె.నీలకంఠరెడ్డి ఐఏఎస్ అన్నారు. మండల పరిధిలోని అగతవరప్పాడు





గ్రామంలో శుక్రవారం హే పన్ స్వచ్ఛంద సంస్థ వారు నూతనంగా నిర్మించిన షార్ట్ స్టే హోమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నీలకంఠరెడ్డి మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి హెచ్ఐవి ఏ ఆర్ టి చికిత్సల కోసం వచ్చే రోగులు ఒకటి రెండు రోజులు గుంటూరులో ఉండవలసి వచ్చినప్పుడు ఉండటానికి ఎన్నో ఇబ్బందులు పడే వారన్నారు. అలాంటి ఇబ్బందులు లేకుండా వాళ్ల ఉండటానికి షార్ట్ స్టే హోమ్ సెంటర్ ప్రారంభించడం హర్ష నియమన్నారు. సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తాడిబోయిన శ్రీనివాసును అభినందించారు. ఒకప్పటితో పోల్చుకుంటే హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పట్టాయని, హెచ్ఐవి నియంత్రణలో ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కీలకపాత్ర పోషిస్తున్నాయి అన్నారు. అయినప్పటికీ హెచ్ఐవి ని మరింత సమర్థవంతంగా కట్టడి చేయాలన్నారు. హెచ్ఐవి తో జీవిస్తున్న గర్భవతులు సక్రమంగా మందులు వాడితే పుట్టబోవు బిడ్డకు రాకుండా కాపాడవచ్చునన్నారు. ఒకప్పుడు సమాజంలో హెచ్ఐవి పై తీవ్ర వివక్షత ఉండేదని కాని నేడు వారి పరిరక్షణ కోసం తెచ్చిన చట్టాలు వారి హక్కులను రక్షిస్తున్నాయన్నా రు. వ్యాధిగ్రస్తులు వైద్య, ఆరోగ్య, సామాజిక పరంగా వివక్షను ఎదుర్కొంటే ఏ ఆర్ టి సెంటర్లో అంబుడ్స్ మన్ ఫారంను నింపితే జిల్లా వైద్యశాఖ అధికారి సమక్షంలో విచారణ జరిపి వారికి జరిగిన అసౌకర్యాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం హెచ్ఐవి తో జీవిస్తున్న చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. హ్యాపెన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ హెచ్ఐవి తో జీవించే వారి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు. ప్రతి నెల హెచ్ఐవి జీవించే చిన్నారులకు పౌష్టికాహారం అందజేయడంతో పాటు పాజిటివ్ వివాహాలు జరిపి హెచ్ఐవి రహిత సమాజాన్ని నెలకొల్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సంధ్యావళి, ఏపీ శాక్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్, వరల్డ్ విజన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మేరీ జోన్స్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అమ్మాజీ, సిపిఎంలు లంకపల్లి మధుసూదనరావు, శ్యామ్ సీన్, సిపిఓ మల్లేశ్వరరావు, డిఐసి వీరాస్వామి, పిఎం కె.విజయలక్ష్మి, తాళ్ళ శ్రీనివాసరావు, పలు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు .

# వస్తున్నాడు చిత్రానికి క్లాప్ కొట్టిన చిల్లపల్లి శ్రీనివాసరావు

**మంగళగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మంగళగిరిలోని శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో శ్రీ లక్ష్మీ గణపతి క్రియేషన్స్ సమర్పిస్తున్న "వస్తున్నాడు" చిత్రం లాంచింగ్ కార్యక్రమం నియోజకవర్గ ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు మరియు హీరో ఎం. రాఘవేంద్రరావు చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ముఖ్య అతిథిగా ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఫస్ట్ క్లాప్ కొట్టి చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. అదే సమయంలో కెమెరా రోల్ చేయడం ద్వారా చిత్రీకరణకు శ్రీకారం



చుట్టారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూస్వామివారి ఆశీస్సులతో సినిమా ఘనవిజయం సాధించాలని, శ్రీ లక్ష్మీ గణపతి క్రియేషన్స్ సంస్థకు మంచి పేరు, లాభాలు చేకూరాలని ఆకాంక్షించారు. గతంలో కృష్ణ, కృష్ణంరాజు, సుమన్ తదితర ప్రముఖులు మంగళగిరిలో చిత్రీకరించిన పలు చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయని గుర్తుచేశారు. ఇదే తరహాలో "వస్తున్నాడు" చిత్రం కూడా విజయాన్ని అందుకోవాలని అభిలాషించారు. ఈ సినిమా లాంచింగ్ వేడుకలో రాష్ట్ర పద్మశాలీయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబదయ్య, మంగళగిరి మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ భోగి కోటేశ్వరరావు, బోర్డు మెంబర్ తిరుమలశెట్టి మురళీకృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# వీసితో వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ భేటి



గుంటూరు, ఫిబ్రవరి20, ప్రభాతవార్త: ఏఎన్‌యులో డాక్టర్ వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పేరును కొనసాగించాలని కోరుతూ శుక్రవారం ఇన్‌చార్జ్ వీసి కె.గంగాధర్, రిజిస్ట్రార్ సింహాచలం లను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఇన్‌చార్జ్ డాక్టర్ పంతగాని రమేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్రలు మీడియాతో మాట్లాడారు. గురువారం ఇంజనీరింగ్ కళాశాలకు ఉన్న వైఎస్ఆర్ పేరును తొలగించడం సరికాదన్నారు. వీసిగా ప్రజాస్వామ్య బద్దంగా పాలనచేయాలని కోరారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గకుండ గౌరవ హోదాను కలిగిఉండాలన్నారు. పాలకుల మెప్పుద్వారా ఉన్నత పదవులు రావని పాలనలో అభివృద్ధి చూపాలన్నారు. ఇటువంటి విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు. చాలామంది అధికారులు ఇప్పుడు ఆయా హోదాలను అనుభవిస్తున్నారంటే దానికి కారణం వైఎస్ఆర్ అని అన్నారు. ఆయన 2006, 2009 సంవత్సరాలలో భర్తీ చేసిన అధ్యాపక పోస్టుల ద్వారా ఇప్పుడున్న అధికారులు పర్మినెంట్ హోదాను పొందారని గుర్తుచేశారు. కనీసం పదవిలో ఉండి చనిపోయిన మాజీ సీఎంకు ఏఎన్‌యు గౌరవించకపోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంలో వర్సిటీ అధ్యక్షుడు ఆసిఫ్ పఠాన్, ఉపాధ్యక్షులు పంతగాని చందు, ప్రధాన కార్యదర్శి గోపీ కృష్ణ యాదవ్, అధికార ప్రతినిధి భానుకిరణ్, జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్, నాయకులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

**యుద్ధవాతావరణం :** వైఎస్ఆర్ సిపి విద్యార్థి విభాగం శుక్రవారం సాయంత్రం వర్సిటీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడుతుందనుకుని పలువురు విద్యార్థి నాయకులు, టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు వర్సిటీ మెయిన్ గేట్ వద్ద కొంతసేపు హడావిడి చేశారు. వైఎస్ఆర్‌సిపి విద్యార్థి నాయకులను వర్సిటీలోకి రానీయకుండ సెక్యూరిటీ సిబ్బంది గేట్లు వేశారు. వర్సిటీ వద్ద పరిస్థితిపై సమాచారం అందుకున్న పెదకాకాని సీఐ నారాయణ స్వామి తనబెటాలియన్‌తో వర్సిటీ వద్దకు వచ్చి ఇరువర్గాలకు సర్దిచెప్పారు. ఎటువంటి ఆందోళన జరుగకుండ బందోబస్తు నిర్వహించారు.

# శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** స్థానిక కొరిటెపాడు పార్కులోని శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ స్టేట్ మరాఠా అసోసియేషన్ కార్యదర్శి, గుంటూరు జిల్లా అధ్యక్షులు జాజమ్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ వేడుకలు ఘనంగా నిర్వహించి పాల్గొన్న వారికి మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత శివాజీ మహారాజ్



స్ఫూర్తితో రాష్ట్ర,దేశ సేవ చేయాలన్నారు. కార్యక్రమంలో జాజమ్ చైనా మస్తాన్‌రావు, భజరంగ్‌దళ్ గోపికృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు, విశ్వహిందూ పరిషత్ సంయుక్తంగా జయ,జయ ధ్వానాలతో శివాజీ మహారాజ్ జెండాలతో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.

# దోమలు బాబోయ్ దోమలు

## -వస్తున్న విషజ్వరాలు -పట్టించుకోని అధికారులు

**ఎ కొండూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో దోమల బెడద, జ్వరాల వల్ల మండల ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేక గ్రామాల్లో రాత్రి పూట దోమల వల్ల కంటిపై కునుకు లేకుండా పోతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో ముంగ ఎ కాల్వల్లో పూడిక తీత పనులు సరిగా లేక డ్రైనేజీలు దోమలకు నిలయాలుగా మారి వృద్ధి చెందున్నాయని, పలువురు ఆరోపించారు. ఈ దోమలవల్ల అనేక గ్రామ పంచాయలోన ప్రజలు జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబబధిత వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, మలేరియా శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లిప్త వైఖరి అవలంభిస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామాల్లో పనిచేయాల్సిన ఎఎన్ఎంలుకొన్ని గ్రామాల్లో స్థానికంగా నివాసం ఉండకుండావేర మండలాల్లో నివాసం ఉంటూ వారి చిత్తానుసారంగా ఉంటూ ఉద్యోగబాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలు విమర్శించారు. ఇకనైన మండలంలో ఆయ వా గ్రామ పంచాయతీల్లో దోమల నివారణకు ఫాగింగ్ మందు నివారణ చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రావలోన జ్వరాల బరిన పడి వారిని గుర్తించి వారికి ప్రభుత్వ వైద్యసేవలు అందించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని మండల ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నేడు కలెక్టర్ లక్ష్మీశ చీమలపాడు రాక..

# స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వాహణ

**ఎ కొండూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామ సవాలయ ఆలయంవద్ద శనివారం ఉదయం 7 గంటలకు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీలో పాల్గొంటారని ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు తెలిపారు. ఈ ర్యాలీలో ప్రజలు సీనియర్ సిటీజన్స్ మేథావులు, కవులు, కళాకారులు జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడివో శ్రీనివాసరావు కోరారు.

# సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన శావల దేవదత్

**తిరువూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చటానికి కూటమి ప్రభుత్వం తీసుకొనే చర్యలలో భాగంగాముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుసూచనలతో సేంద్రీయ వ్యవసాయ



ఉత్పత్తులను పెంచే దానిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ శుక్రవారం తిరువూరు మండలం కాకర్ల గ్రామంలో జరుగుతున్న సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి అనంతరం వారికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్పత్తిదారుల అభ్యర్థన మేరకు తిరువూరు పట్టణంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుటకు విక్రయశాల ఏర్పాటు గురించి తిరువూరు మున్సిపల్ అధికారులతో మాట్లాడటం, వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. త్వరలో సేంద్రియ ఆహార ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం శనివారం కృష్ణారావుపాలెంలో జరిగే జిల్లాస్థాయి సేంద్రీయ ఉత్పత్తుల ప్రదర్శనశాలను సందర్శించి సేంద్రియ ఉత్పత్తుల సాగులో మెళుకువలు నేర్చుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలోసుంకర కృష్ణ మోహన్ సగ్గుర్తి సుభాష్ చంద్ర బోస్‌నెక్కడపు మధుబాబుతాళ్లూరు రవికొమ్మినేని రాజేష్ ఖన్నాప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా భారత్ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సమావేశాలు

**తిరువూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా దోనేపూడి శంకర్, ప్రత్యేక ఆహ్వానితునిగా తూము కృష్ణయ్య పాల్గొనగా తిరువూరు టౌన్ భారత్ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సమావేశాలు ఈ నెల 16, 17, 18 తేదీలలో కాకినాడలో మూడు రోజుల పాటు ఘనంగా



నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలలో ఎన్టీఆర్ జిల్లాలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన కామ్రేడ్ దోనేపూడి శంకర్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నిక కావడం జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని సిపిఐ తిరువూరు నియోజకవర్గ సమితి తెలిపారుఎన్టీఆర్ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాలకు పునాది వేసి గ్రామీణ ప్రాంతాల్లో పేదలు శ్రమజీవుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు దోనేపూడి శంకర్ అని నాయకులు కొనియాడారు. గ్రామీణ కార్మికులు రైతులు నిరుద్యోగ యువత సమస్యలపై అనేక ఆందోళనలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ఆయనకు రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించడం జిల్లాకు గౌరవప్రదమైన విషయమన్నారు. రాష్ట్ర సమితి సభ్యునిగా ప్రత్యేక ఆహ్వానితునిగా ఎన్నికైన కామ్రేడ్ తూము కృష్ణయ్యకు కూడా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేసి ఉద్యమాల ద్వారా పేద ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలందిస్తున్న నాయకత్వానికి రాష్ట్ర సమితి అవకాశం కల్పించడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా సుంకర వీరభద్ర భవన్‌లో ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయంలో దోనేపూడి శంకర్, తూము కృష్ణయ్యలకు చిరు సత్కారం నిర్వహించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి నాయకులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బుట్టి రాయ్యప్ప, సిపిఐ తిరువూరు నియోజకవర్గ సమితి తరఫున కార్యదర్శి షేక్ నాగుల్ మీరా చిలుకూరి వెంకటేశ్వరరావు మర్సకట్ల త్యాగరాజు మాలపాటి ఉదయ్ ఎస్.కే. సుభాని ముచ్చింతాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# ప్యూర్ ఎనర్జీకి చారిత్రాత్మక న్యాయ విజయం

**విజయవాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గత నెల 29న సంగారెడ్డిలోని మూడవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కోర్టు, ప్యూర్ ఎనర్జీకి అనుకూలంగా రూ. 50 లక్షలు నష్ట పరిహారాన్ని వసూలు చేయాలని కోర్టు ఆదేశించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు చేసే దురుద్దేశపూరిత తప్పుడు ప్రచారాలకు వ్యతిరేకంగా, ఎదుగుతున్న స్టార్టప్ బ్రాండ్‌లకు నిర్ణయాత్మక విజయాన్ని అందిస్తూ, భారత రాజ్యాంగం ప్రకారం పరువు హక్కు అనేది ప్రాథమిక హక్కు అని ప్రిసైడింగ్ జడ్జి జి. సునీత రవీంద్ర రెడ్డి చెప్పారు. ఈవీ ట్రాక్సెల్ ఎక్స్‌ప్లగా సుపరిచితుడైన ఒంగోలుకు చెందిన ఆదిత్య ప్రభాకర్ చర్యల వల్ల ప్యూర్ ఎనర్జీకి అపారమైన పరువుకు పరిహారం చెల్లించలేని నష్టం వాటిల్లిందని న్యాయమూర్తి అన్నారు. ప్యూర్ ఈవీ ట్రేడ్‌మార్క్, డిజైన్ల దుర్వినియోగం, పరువు తీయడంపై శాశ్వత నిరోధాజ్ఞ విధించింది.

## అత్యుత్తమ నాణ్యతతో తాజా ఉత్పత్తులే హెరిటేజ్ ఫుడ్స్ లక్ష్యం

**విజయవాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** అత్యుత్తమ నాణ్యతతో కూడిన తాజా ఉత్పత్తులే తమ లక్ష్యమని హెరిటేజ్ ఫుడ్స్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఇంటికి తాజా, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందించడం, రైతులకు సాధికారత కల్పించడం ఇవే లక్ష్యమన్నారు. లక్షలాది మంది పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ 33 ఏళ్ల ప్రస్థానాన్ని ఘనంగా కొనసాగిస్తున్నామన్నారు.

## శ్రీ విఘ్నేశ్వరస్వామివారి దేవాలయానికి చెందిన షాపులను లైసెన్స్ అద్దె కాలపరిమితికి వేలం పాటలు

### -కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎన్ మల్లేశ్వరి

**పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** తెనాలి పట్టణంలోని గాంధీనగర్, నందులపేటలో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వరస్వామివారి దేవాలయానికి చెందిన షాపులను లైసెన్స్ అద్దె కాలపరిమితికి వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎన్ మల్లేశ్వరి తెలిపారు. 44గజాలలోని 12గజాల షాపు, 32గజాల ఖాళీస్థలం, 75గజాల ఇల్లు 1వ అయిటం, 75గజాల ఇల్లు 2వ అయిటము 21-02-2026నుండి 20-02-2028వరకు అద్దె కాలపరిమితికి ఇచ్చేందుకు వేలం పాటలు నిర్వహిస్తున్నామన్నారు. హిందూ దేవాదాయధర్మాదాయశాఖ రూల్స్ ప్రకారం అన్యమతస్తులు పాటలో పాల్గొనకూడదన్నారు. పాటదారుడు పాటకు ముందు ప్రతి షాపుకు రూ.25వేలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. అద్దెదారుడు ప్రతి సంవత్సరము అద్దెను ముందుగానే చెల్లించాలన్నారు.

# భూముల రీసర్వే సమాచారం రైతులకు తెలపాలి

**కొల్లిపర, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో భూములు రీసర్వే సమాచారాన్ని విధిగా రైతులకు తెలియజేయాలని మండల తహశీల్దార్ సిద్ధార్థ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొల్లిపర తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌వో, విలేజీ సర్వేయర్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో భూమి యజమానుల సమక్షంలోనే కొలతలు వేయాలని చెప్పారు. ప్రజల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో విఆర్‌వోలు, విలేజీ సర్వేయర్లు ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, మండల సర్వేయర్ హరికృష్ణ, ఆర్‌ఐ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం

**కొల్లిపర, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉపాధ్యాయులపై ఉందని మండల విద్యాశాఖాధికారిణి ఝాన్సీలత స్పష్టం చేశారు. శుక్రవారం కొల్లిపర మండలంలోని మున్నంగి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారిణి ఝాన్సీలత ఆకస్మికంగా తనిఖీ



చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు తెన్నులను నిశితంగా పరిశీలించారు. ఉపాధ్యాయుల నుంచి సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధితో పాటు ప్రణాళికాబద్ధంగా ఉత్తమ విద్యను విద్యార్థులకు బోధించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె చెప్పారు. వంట చేసే విషయంలో ఏజెన్సీ నిర్వాహకులు అజాగ్రత్తతో వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఝాన్సీలత హెచ్చరించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలని ఉపాధ్యాయులను ఆమె ఆదేశించారు. పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఝాన్సీలత చెప్పారు.

# పేకాటలో 7గురు అరెస్టు

**కొల్లిపర, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మండలంలోని తూములూరు అడ్డరోడ్డు వద్ద గల పంటకాల్వలో శుక్రవారం పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ ప్రసాద్ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.4300 సీజ్ చేసినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రసాద్ పేర్కొన్నారు.

# అవయవదాత కుటుంబానికి ప్రభుత్వపరంగా సాయం

### -తహశీల్దార్ గోపాలకృష్ణ

**తెనాలి టౌన్ ఫిబ్రవరి19(ప్రభాతవార్త):** ఇటీవల రోడ్డుప్రమాదంలో మరణించిన, తెనాలి పట్టణం పినపాడుకు చెందిన పెరుగు అమర్ బాబు, ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయ్యి అవయవ దానం చేయడం ద్వారా మరెందరికో జీవదానం చేశారు. ఈమేరకు వారి కుటుంబ సభ్యులు ఎఫ్ఎంసి కోసం



దరఖాస్తు చేసుకోగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనలతో, తహసీల్దార్ కేవి. గోపాలకృష్ణ ఒక్కరోజులోనే మంజూరు చేసి, స్వయంగా వారి నివాసానికి వెళ్లి సర్టిఫికెట్ అందజేశారు. అదేవిధంగా 35 కిలోల బియ్యం కార్డు మంజూరుకు ఆమోదం తెలుపగా, అవయవ దానం చేసిన వ్యక్తి తల్లికి ప్రభుత్వం తరఫున పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# 22న పద్మశ్రీ ఈమని శంకరశాస్త్రి పురస్కార ప్రధానోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉదయం శ్రీపద్మావతి కళ్యాణ వేదికపై సాయంత్రం 6గంటల నుండి అన్నమయ్య కళావేదిక పై రామరాజు ఫౌండేషన్, రామరాజు ఇన్‌ఫ్రాడెవలపర్స్ అధినేత డాక్టర్ రామరాజు శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో ప్రతి ఏడాగి నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం వీణాఝురి 22-02-2026న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీణాఝురి కార్యక్రమంలో ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు 9మంది వీణా విద్వాంసుల వీణా కచేరీలు, సాయంత్రం పురస్కార గ్రహీత ప్రముఖ వీణా విద్వాంసురాలు పారుపల్లి సుజన వీణా కచేరి, పురస్కార ప్రధానం జరుగుతాయని తెలిపారు. అనేకమంది పురప్రముఖులు, కళాకారులు పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని అన్నారు. సమావేశంలో లక్ష్మీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేడు,రేపు సేంద్రియ వ్యవసాయ మేళా

**విజయవాడ తూర్పు, ఫిబ్రవరి 20,(ప్రభాతవార్త) :** ఈ నెల 21వ తేదీ శనివారం ఎ.కొండూరు మండలం, కృష్ణారావు పాలెంలో, 22వ తేదీన విజయవాడలో భారీస్థాయిలో ఎన్‌టీఆర్ జిల్లా సేంద్రియ మేళాఆర్గానిక్ రైతోత్సవం జరగనుందని, అన్నదాతలు, ప్రకృతి వ్యవసాయ ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. ఆర్గానిక్ రైతోత్సవం జరగనున్న నేపథ్యంలో వీటికి చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి రెవెన్యూ, ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్థక తదితర సమన్వయ శాఖల అధికారులతో శుక్రవారం వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు రైతులకు సామర్థ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ మేళాలో సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ స్టాళ్లు కూడా ఉంటాయని, సేంద్రియ సాగుకు అవసరమైన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందన్నారు. రైతు-నిపుణుల పరస్పర చర్చా వేదికల ద్వారా సందేహాల నివృత్తితో పాటు మేధోమథనానికి అవకాశం కల్పించినట్లు వివరించారు. ఇదేవిధంగా ప్రకృతి వ్యవసాయ రైతులు, వినియోగదారులు, సంస్థలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ నెల 22వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలోనూ ప్రకృతి వ్యవసాయ మేళాను నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. రైతులు పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర లభించేలా మార్కెటింగ్ లింకేజీలు ఏర్పాటు చేయడంతో పాటు ఎంవోయూలపై అవగాహనతో పాటు అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించి, మంచి ఫలితాలు వచ్చేలా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

# మానవతాన్ని చాటుకున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

**పెనమలూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కానూరు సిద్ధార్థ శుక్రవారం యువకులు కామయ్య తోపు నుండి పోరంకువైపుగా బైక్ పై వెళుతుండగా క్రింద పడిపోయారు అదే సమయంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అటువైపుగా వెళుతుండగా చూసి అధికారాన్ని హోదాన్ని పక్కనపెట్టి మానవతా దృక్పథంతో ఆ యువకుల వద్దకు వెళ్లి వారిని తన కారులో తాడిగడప గ్రామంలోని కాపిటల్ హాస్పిటల్కు ప్రథమత్వం ప్రథమ చికిత్స నిమిత్తం తరలించారు ముగ్గురికి కూడా తలకు తీవ్ర గాయాలైనవి శుక్రవారం కళాశాలలో ఎస్ యు ప్రజు ఉత్సవాలు జరుగుతుండగా ఆ నిమిత్తం కళాశాల వద్ద ఇకనైనా యూనివర్సిటీలో ఏదైనా వేడుకలు



జరిగేటప్పుడు యూనివర్సిటీ ముందు తగిన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు

## శ్రీరామ చరితం మానవ మనుగడకు దోహదం : వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** శ్రీరామ చరితం మానవ మనుగడకు ఎంతో దోహదపడుతుందని, శ్రీరాముని దివ్యమైన చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని కొత్తరెడ్డి పాలెంలో శ్రీ సీతారామాంజనేయ స్వామివారి నూతన విగ్రహ ప్రతిష్ఠామహోత్సవ కార్యక్రమంలో మురళీకృష్ణ పాల్గొని స్వామివారికి ఆశీస్సులు అందుకున్నారు. ప్రతి ఒక్కరూ రామ కథకు సంబంధించిన శ్రీమద్రామాయణాన్ని తెలుసు కోవాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# పాడిరైతుల పురోభివృద్ధికు గోకులం షెడ్లు దోహదం

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పాడి రైతుల పురోభివృద్ధికి గోకుల షెడ్లు బాసటగా నిలుస్తాయని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు, ఎంపీడీవో రమేష్ బాబు



పేర్కొన్నారు. మండలంలోని శివారు గ్రామం కోవెలమూడిలో శుక్రవారం రైతు చింకా బసవయ్య మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా, పశుసంవర్ధక శాఖ సమన్వయంతో, రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసిన గోకుల షెడ్డును వారు స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సాంబశివరావు మాట్లాడుతూ..పాడి, పంటలు మన సంస్కృతికి పునాదులని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. అందుకే పాడి రైతులకు అండగా నిలిచేందుకు ఈ గోకులం షెడ్డు పథకం ఉపయోగ పడుతుందని వివరించారు. రాష్ట్రంలో పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దానిలో భాగంగా పశువుల సంక్షేమానికి ప్రభుత్వం చేయూత నందిస్తుందని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో రైతులకు మంచి రోజులు వచ్చాయని, పాడి రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం మినీ గోకులం షెడ్లను మంజూరు చేసి నిర్మిస్తుందని తెలియజేశారు. ఎంపీడీవో రమేష్ బాబు మాట్లాడుతూ రెండు పశువుల యూనిట్ కు రూ.1.15 లక్షలు, నాలుగు నుండి ఆరు పశువుల యూనిట్ కు రూ. 2.30 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద 90 శాతం రాయితీని ప్రభుత్వం అందిస్తుందని, మిగిలిన 10శాతం వాటాను లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే 20 గొర్రెలు, మేకల యూనిట్ కు రూ.1.30 లక్షలు, 50 జీవాల యూనిట్ కు రూ.2.30 లక్షలు, 100 కోళ్ల షెడ్డు కు రూ.87వేలు, 200 పైన ఉన్న వాటి యూనిట్ కు రూ.1.32 లక్షలు గా నిర్ణయించిందన్నారు. వీటి నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద 70శాతం రాయితీ ప్రభుత్వం అందిస్తుండగా, మిగిలిన 30శాతం వాటాను లబ్ధిదారుడు చెల్లించుకోవాల్సి ఉందని తెలియజేశారు. మన పల్లెల్లో సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు వీటి నిర్మాణంతో శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షులు మన్నవ పూర్ణచంద్రరావు, సొసైటీ అధ్యక్షులు తోట అప్పయ్య, ఉపసర్పంచ్ గద్దం గంగాధర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లికొండ శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నేత దాసరి శ్రీశైలం, నియోజకవర్గ తెలుగు యువత, ఎస్సీ సెల్ నేతలు నాగిశెట్టి నాగరాజు, కొండ్రు మునలయ్య, పంచాయితీ సెక్రటరీ ఖాన్, వీఆర్వో మోలాలి, ఐటిడిపి పులివర్తి రత్నరాజు, పార్టీ నాయకులు ఆలా శివయ్య, భావనాసి జేసుకృప, బుర్రి దాసు, వార్డు సభ్యులు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ మాంటిసోరి పాఠశాలలో కిడ్స్ స్కూల్ నూతన భవన నిర్మాణంకు శంకుస్థాపన

**పెదనందిపాడు ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)** పెదనందిపాడు లో సుమారు 50 సంవత్సరాల చరిత్ర కలిగిన లయన్స్ మాంటిస్సోరి (సీబీఎస్‌ఈ) పాఠశాలలో దాత తాళ్లూరి పూర్ణచంద్రరావు (యూఎస్ఏ) సహకారంతో పాఠశాల ఆవరణలో శుక్రవారం. పాలకవర్గ చైర్మన్ దాసరి శేషగిరిరావు కుసుమాంబ. ముద్దన నగరాజకుమారి రాఘవయ్య. దంపతులచే లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించనున్న. కిడ్స్ స్కూల్ నూతన భవన నిర్మాణం కు శంకుస్థాపన చేశారు. పది గదులతో నిర్మించే ఈ భవనం కిడ్స్ స్కూల్ కె ఉపయోగిస్తామని చైర్మన్ దాసరి



శేషగిరి రావు. అధ్యక్షులు అరవపల్లి కృష్ణ. పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ముద్దన నగరాజుకుమారి తెలిపారు. ప్రతి ఏడాది తమ పాఠశాలలో అనుభవం గల ఉపాధ్యాయులను నియమించుకుంటూ విద్యార్థులకు విద్యాబోధనలో నూతన వరవడి సృష్టించుకుంటూ ఈ ప్రాంతంలోనే తమ పాఠశాలకు మంచి పేరు తెచ్చుకునే విధంగా పాలకవర్గం కృషి చేస్తుంది. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది దేశ విదేశాల్లో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ పావులూరి శ్రీనివాసరావు. దాసరి సత్యనారాయణ. ఏ రామ సుబ్బారావు. కే ఉమామహేశ్వరరావు. డి ఎల్ ఎస్ ఆర్ ప్రసాద్. డి శేఖర్. పి హరి వెంకటకృష్ణ. ఏ రాఘవరావు. ఎస్ రామ సుబ్బారావు. గేరా రత్నం. పలువురు దాతలు పాల్గొన్నారు.

## గుంటూరు మిర్చి యార్డు చైర్మన్‌ను సత్కరించిన ఏటుకూరు తెదేపా నేతలు

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చి యార్డు (ఏయంసి) ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కుర్రా అప్పారావును గుంటూరు రూరల్



మండలంలోని ఏటుకూరు గ్రామానికి చెందిన టిడిపి నేతలు శుక్రవారం ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలుసుకుని మెమెుండతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. గుంటూరు మిర్చియార్డు ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన వాణిజ్య కేంద్రమని, రైతుల శ్రమకు సరైన విలువ లభించే వేదికగా ఇది మరింత అభివృద్ధి చెందాలి కోరారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి ఉగ్గిరాల మార్కండేయులు, టిడిపి నగర కార్యదర్శి నిశంకరావు అమర్నాథ్, ఉగ్గిరాల పూర్ణ, నల్లగా వెంకటస్వామి, తన్నీరు ఉదయ భాస్కర్, ఏటుకూరి నాగస్వామి, తదితర కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దోమకాటు నివారణపై అవగాహనా సదస్సు

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 19(ప్రభాతవార్త):** దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ఆవుల గోపాల కృష్ణమూర్తి మున్సిపల్ పాఠశాలలో డిబేట్ నిర్వహించిన మలేరియా సిబ్బంది. శుక్రవారం తెనాలి పట్టణము స్థానిక చినరావూరు అన్నం వారి వీధి ఆవుల గోపాలకృష్ణమూర్తి మున్సిపల్ పాఠశాల యందు మలేరియా సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలకొల్లు నందకుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు నీలమ్మ , కొండలు, శాంతి, విజయ స్థానిక ఆరోగ్య సిబ్బంది సహకారంతో పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు దోమల యొక్క పెరుగుదల వాటి ద్వారా వ్యాపించే వ్యాధులు గ్రాములు పుట్టకుండా చేయుట తదితర అంశాలపై అవగాహన కల్పించి అనంతరం డిబేట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ దోమల యొక్క పుట్టుక వాటి యొక్క ఉత్పత్తి వాటి ద్వారా వ్యాపించే వ్యాధులు తదితర అంశములపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా నీటి నిల్వలను చెక్ చేసుకొనుట, నీటి నిల్వలను శుభ్రం చేసుకొనుట, నీటి నిల్వలను వారానికి ఒకటి లేదా రెండు సార్లు మార్చుకొనుట తదితర చిన్న చిన్న జాగ్రత్త వలె పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకొనవచ్చునని తెలిపారు వీటిని సక్రమంగా వినియోగించుట ద్వారా ప్రాణాలను కాపాడుతుందని అదే నీరు నిల్వ ఉంచుకోవడం వలన దోమలు వృత్తి చెంది ప్రాణసంకటముగా మారుతుందని తెలిపారు. తెనాలి పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమోళి మాట్లాడుతూ దోమతెరల ప్రాముఖ్యత నీటి నిల్వలు కలిగే అనర్థాలు జ్వరాలు వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు వైద్య సలహా మీదకు రక్త పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ తగిన చికిత్స ద్వారా ప్రమాదం నుంచి తప్పించుకొనవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలకొల్లు నందకుమార్



మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది చెప్పిన విషయాలు అవగాహన చేసుకుని ఆచరణలో పెట్టడమే కాక ఇతరులకు కూడా తెలియచేసి బహుళ ప్రచారం చేయించడం ద్వారా అవగాహన కలిగి ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులతో దోమలపై అవగాహన డిబేట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు , ఆరోగ్య కార్యకర్తలు, చినరావూరు శానిటరీ సెక్రటరీ కొమ్మవరపు సంధ్య, వార్డ్ హెల్త్ సెక్రటరీ భారతీదేవి ఆశా కార్యకర్త ఉషారాణితదితరులు పాల్గొన్నారు.

